అప్పుల బాధతో కూలీ ఆత్మహత్య

లక్షెట్టిపేట, జనవరి 20: మండలం లోని చందారం గ్రామానికి చెందిన తేజావత్ బాపులాల్(40) ఉరి వేసు కుని ఆత్మహత్య చేసుకుని మృతి చెంది నట్లు ఎస్ఐ లక్ష్మణ్ శనివారం తెలి పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు గతంలో వివాహం చేసుకోగా భార్య చనిపోవడంతో రెండవ వివాహం చేసుకున్నాడు. మొదటి భార్యకు ఇద్దరు పిల్లలు కాగా రెండవ భార్యకు కూడా ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడు కూలీ పని చేసు కుంటూ కుటుంబాన్ని పోషించుకుం టున్నాడు. సరైన ఉపాధి లేక కుటుంబ పోషణ కోసం రూ.3 లక్షల వరకు అప్పు చేశాడు. అవి తీర్చడం కష్టంగా మారడం, కుటుంబ పోషణ భారమై ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతుడి భార్య చంద్రకళ ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఘనంగా భజన

రేపు శోభాయాత్ర

చెన్నూర్ టౌన్, జనవరి 20 : చెన్నూర్ పట్టణంలో స్థానిక ఆర్యవైశ్య యూత్ ఆధ్వర్యంలో శనివారం భజన కార్య క్రమం ఘనంగా నిర్వహించారు. 22న అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్కరించు కొని స్థానిక జగన్నాథ ఆలయం ఆవ రణలో రాత్రి 8 గంటల నుంచి భజన కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొ న్నారు. అనంతరం అల్పాహార విందు ఏర్పాటు చేశారు. పెద్ద సంఖ్యలో ఆర్య వైశ్యులు, భక్తులు పాల్గొన్నారు. ఆది వారం రోజు ఉదయం 10 గంటలకు చెన్నూర్‌లోని జగన్నాథ ఆలయం నుంచి నిర్వహించనున్న శోభాయా త్రలో పెద్ద సంఖ్యలో భక్తులు, ఆర్యవై శ్యులు పాల్గొనాలని వారు కోరారు.

సమస్త తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319418-All

CHANGE OF NAME
R.N.INO. TELMUL/2016/73158
HSE NO. 1051/2023-2025
I, N. VIJAYCHANDAR @ NAKKA VIJAY CHANDAR S/o. KANTHAIAH, B.A., B.P.E.d., Physical Education Trainee (PET), shall henceforth be known as NARADASU VIJAY CHANDAR RAO S/o. KANTHAIAH, for the purpose of correction of wrong entries occurred in school records due to parental mistake.
Ramakrishnapur 28-12-2023
N. VIJAYCHANDAR @ NAKKA VIJAY CHANDAR

EDUCATION
★ Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్: డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల సంప్రదించండి...
GST 5% పన్నుతో
సంప్రదించండి: 91827 77676, 91827 77679
91827 77671, 91827 77677

ప్రతి విద్యార్థి పట్టుదలతో చదవాలి

- విద్యార్థులకు ఎంపీడీవోల సూచన
- కస్తూర్బా విద్యాలయాల్లో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

లక్షెట్టిపేట : అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో నాగేశ్వర్‌రెడ్డి

కన్నెపల్లి : విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్, ఎంపీడీవో

లక్షెట్టిపేట, జనవరి 20: ప్రతి విద్యార్థీ లక్ష్యంతో పట్టుదల, క్రమశిక్షణతో చదవాలని లక్షెట్టిపేట ఎంపీ డీవో నాగేశ్వర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో శనివారం విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధిస్తే ఉన్నత ఉద్యోగాలు సాధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కవిత, మండల వ్యవసాయ అధికారి ప్రభాకర్‌రెడ్డి, ఏఎస్ఐ రాములు, పాఠశాల, కళా శాల సిబ్బంది విద్యార్థినులు పాల్గొన్నారు.

కోటపల్లిలో..

కోటపల్లి, జనవరి 20 : కోటపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు కెరియర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. పాఠశాలలో జరి గిన పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు ఎంపీడీవో భాస్కర్ హాజరై మాట్లాడారు. విద్యార్థులు శ్రద్ధతో చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని, మంచి ఉద్యోగా లను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రత్యేకాధికారిణి హరిత, ఏవో మహేందర్, పీహెచ్‌సీ వైద్యులు సత్యనారాయణ, పశువైద్యాధికారి పవన్‌కుమార్, ఏఎస్ఐ కాంతా రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారుపల్లిలో పీటీఎం సమావేశం

కోటపల్లి మండలంలోని పారుపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, టీచర్ల సమా వేశాన్ని నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం గుండేటి యోగేశ్వర్ ఆధ్వర్యంలో బాలికా సాధికారత, బాలి ల చదువు, బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకో వాల్సిన చర్యలపై చర్చించారు. వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యా ర్థులు కృషి చేయాలని సూచించారు. ప్రతిభ కనబ ర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చు

మంచిర్యాల అర్బన్, జనవరి 20 : ప్రతి ఒక్కరూ విద్య ద్వారా ఉన్నత లక్ష్యాలను చేరుకోవచ్చని హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలోని రాజీవ్ నగర్‌లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో కేరీర్ గైడెన్స్‌పై నిర్వహిం చిన అవగాహన కార్యక్రమంలో 'జీవన ప్రగతి మార్గదర్శక' అంశంపై మాట్లాడారు. విద్యార్థినులు వివిధ ఉన్నత స్థాయి హోదాలు, వృత్తులు, స్థిరపడే విధంగా ఎలా చదవాలి, ఏమేం చదవాలి అనే విష యాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ డీఈఈ మధూకర్, సబ్ యూనిట్ అధికారి గుండేటి నాందేవ్, మున్సి పల్ టీపీఎస్ శ్యామ్‌సుం దర్, పర్యావరణ ఇంజి నీర్ నాగరాజు, కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న, ఉపా ధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లిలో..

దండేపల్లి, జనవరి20: దండేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో శనివారం కెరీర్ గైడెన్స్‌పై అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మల్లేశ్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదు వుకొని బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాల న్నారు. విద్యార్థులకు పదో తరగతి కీలకమైన దశ అని, ఇక్కడ నుండే ప్రణాళికతో ముందుకు వెళ్లాల న్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సతీశ్‌కు మార్, మండల వ్యవసాయాధికారి అంజిత్‌కు మార్, పశువైద్యాధికారి ధన్‌రాజ్, పీఆర్ఏఈ విక్రమ్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి, జీపీ కార్య దర్శి పృథ్వీరాజ్, విద్యాలయ ప్రత్యేకాధికారి మంజుల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్రమం తప్పకుండా హాజరు కావాలి..

విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజ రుకావాలని దండేపల్లి ఉన్నత పాఠశాల హెచ్ఎం బీసగాని శంకర్‌గౌడ్ అన్నారు. దండేపల్లిలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థుల తల్లిదం

కోటపల్లి : కేజీబీవీలో మాట్లాడుతున్న ఎంపీడీవో భాస్కర్

డ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీ క్షలు సమీపిస్తున్నందున పదవతరగతి విద్యార్థులపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉత్తమ ఫలి తాల కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ఎస్ఎంసీ చైర్మన్ ఎనగందుల సత్యం, సీఆర్పీ గరిగె నర్సయ్య, ఉపాధ్యాయులున్నారు.

భీమారంలో..

భీమారం, జనవరి 20 : మండల కేంద్రంలోని గాంధీ కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా 8, 9, 10 విద్యార్థులకు భవిష్యత్ ప్రణాళిక, సోపనాలపై అవగాహన కల్పించారు. ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచిం చారు. పూర్వ విద్యార్థిని భీమారానికి చెందిన బీ మంజుల సాధించిన ప్రగతిని గుర్తించి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భూమన్న, పశు వైద్యాధికారి రాకేశ్ శర్మ, పీఆర్‌జేఈ రవి , పోలీస్ సిబ్బంది ఆసంపల్లి కిరణ్, ప్రత్యేక అధికారిని కనక లక్ష్మి తదితరులున్నారు.

కన్నెపల్లిలో..

కన్నెపల్లి, జనవరి 20 : విద్యార్థులు కష్టపడి చదువు కుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు, ఎంపీడీవో రాధాకిషన్ పేర్కొ న్నారు. శనివారం కన్నెపల్లిలోని కస్తూర్బా పాఠశా లలో కేరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వ హించి పరీక్షలపై పలు సూచనలు చేశారు.

జన్నారంలో..

జన్నారం, జనవరి 20 : పిల్లలు వారు అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఎంపీడీవో అరుణారాణి సూచించారు. శనివారం మండలంలోని కిష్టాపూ ర్‌లో కేజీబీవీ విద్యాలయంలోని పిల్లలకు అవగా హన కార్యక్రమం నిర్వహించారు. కష్టపడి చదివితేనే ఉత్తమ ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ఈ కార్య క్రమంలో స్పెషల్ అఫీసర్ శ్రీవాణి, ఎంఈవో విజ య్‌కుమార్, డాక్టర్ ఉమశ్రీ, ఎఫ్ఎస్‌వో కిరాణ్మయి జ్యోతి, ఎంపీవో రమేశ్, ఏఎస్ఐ మృత్యుంజయ సర్కార్ పాల్గొన్నారు.

అర్హులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

- ఆర్డీవో రాములు

ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న ఆర్డీవో రాములు

దండేపల్లి, జనవరి 20: 18 సంవత్సరాలు నిండిన యువతీ యువ కులు తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకో వాలని మంచిర్యాల ఆర్డీవో రాములు అన్నా రు. దండేపల్లి లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఓటరు నమోదు కార్యక్ర మాన్ని తహసీల్దార్‌తో కలిసి పరిశీలించారు. ఓటరు నమోదు, తొలగింపు, సవరణపై వివ రాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో తహసీల్దార్ సంధ్యారాణి, ఆర్ఐ భూమన్న, బీఎల్వోలు ఉన్నారు.

కన్నెపల్లిలో..

కన్నెపల్లి, జనవరి 20 : కన్నెపల్లి మండలం లోని జన్కాపూర్ , జజ్జరవెల్లి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను శనివారం కన్నెపల్లి మండల తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు పరి శీలించారు. ప్రత్యేక ఓటరు నమోదును పరి శీలించారు. పోలింగ్ కేంద్రాల్లో తగిన సౌక ర్యాలు ఏర్పాటు చేయాలని సూచించారు.

రామాయణ మహాయాగం

మంచిర్యాల అర్బన్, జనవరి 20 : అయోధ్య బాలరాముని విగ్రహ ప్రతిష్ఠాపనను పురస్క రించుకొని జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో సుదర్శన నార సింహ సహిత విశ్వశాంతి రామాయణ మహా యాగాన్ని శనివారం ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు, సురేఖ దంపతులు ప్రారంభిం చారు. ముందుగా విశ్వనాథ ఆలయం నుంచి భాజాభజంత్రీల మధ్య మహిళల కోలాటాలతో స్వామి వారి రథం శోభాయాత్ర నిర్వహించారు.

శోభాయాత్రలో ఎమ్మెల్యే పీఎస్ఆర్ దంపతులు, భక్తులు

యాగానికి హాజరైన భక్తులు

మహాగణపతి పూజ అనంతరం పుణ్యాహవచనం యాగం ఎమ్మెల్యే దంపతులు పాల్గొని ప్రారంభిం చారు. సాయంత్రం విష్ణుసహస్రనామ పారా యణం, లలితా పారాయణం, భజన కార్య క్రమం నిర్వహించారు. మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో యాగంలో పాల్గొని మొక్కులు చెల్లిం చుకున్నారు. అనంతరం భక్తులకు ఎమ్మెల్యే పీఎ స్ఆర్ అన్నదానం చేశారు.

వాహనదారులు నిబంధనలు పాటించాలి : ఆర్టీవో

వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ఆర్టీవో అధికారులు

మంచిర్యాల ఏసీసీ, జనవరి 20 : వాహన దారులు నిబంధనలు పాటిస్తే రోడ్డు ప్రమా దాలు జరిగే అవకాశం ఉండదని మంచి ర్యాల జిల్లా రవాణా శాఖ అధికారి లెక్కల కిష్టయ్య తెలిపారు. 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు సందర్భంగా శని వారం ఎంవీఐ యోగేశ్వర్‌తో కలిసి మంచి ర్యాల లక్షెట్టిపేట వైపు వెళ్తున్న వాహనదారు లకు అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం వాహనదారులకు పలు సూచనలు చేసి వాహనాలకు స్టిక్కర్లను అంటించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు

బెల్లంపల్లి, జనవరి 20: మొబైల్ మాట్లా డుతూ డ్రైవింగ్ చేయరాదని మోటార్ వెహి కిల్ ఇన్‌స్పెక్టర్ యోగేశ్వర్ తెలిపారు. 37వ జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద శనివారం ఆటో డ్రైవర్లకు అవ గాహన కల్పించారు. రోడ్డు భద్రతకు సంబం ధించిన స్టిక్కర్లను వాహనాలకు అంటిం చారు. తప్పనిసరిగా రోడ్డు భద్రత నిబంధ నలు పాటించాలని సూచించారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

మంచిర్యాల ఏసీసీ, జనవరి 20 : ఈ నెల 22 న అయోధ్యలో శ్రీరాముని విగ్రహ ప్రతి ష్ఠాపన సందర్భంగా పట్టణంలో ఆది, సోమ వారాల్లో మాంసం (మేక, కోళ్లు, చేపలు), మద్యం విక్రయ దుకాణాలు బంద్‌ను పాటించేలా చర్యలు తీసుకోవాలని హిందూ సేవక్ సమాజ్ ఆధ్వర్యంలో శనివారం మంచిర్యాల మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.

ప్రతిపాదనలు పంపించాలి

- ఎంపీపీ చెరుకు దీపికారెడ్డి

మాట్లాడుతున్న చెరుకు దీపికారెడ్డి

భీమారం, జనవరి 20 : గ్రామాల్లో ఉన్న పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో పను లకు ప్రతి పాదనలు పంపించాలని ఎంపీపీ చెరుకు దీపికారెడ్డి పేర్కొన్నారు. భీమారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాల యంలో ఎంపీపీ అధ్యక్షతన శనివారం ప్రత్యేక బ్లాక్ పంచాయతీ అభివృద్ధి ప్లాన్‌లో భాగంగా సర్వసభ్య సమావేశంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లా డుతూ..అంగన్‌వాడీ కేంద్రాల్లో టాయి లెట్స్, శానిటేషన్, పాఠశాలలకు ప్రహరీల నిర్మాణాలు ప్రణాళికలో భాగంగా ప్రతిపాద నలు పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ విశ్వంబర్, మండల కో అప్షన్ మెంబర్ బాబర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలతో పనులు చేపట్టాలి

ప్రణాళికలతో పనులు చేపట్టా లని సర్పంచ్ గద్దె రాంరెడ్డి, పంచా యతీ కార్యదర్శి శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రం లోని పంచాయతీ కార్యాలయంలో 2024-2025 ఆర్థిక సంబంధించిన జీపీడీపీ అవగా హన గ్రామ సభలు నిర్వహించారు.

వేమనపల్లిలో గ్రామ సభ

వేమనపల్లి, జనవరి 20 : వేమనపల్లి పంచాయతీ కార్యాలయంలో శనివారం అభివృద్ధి ప్రణాళిక గ్రామసభను సర్పంచ్ మధుకర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కోలి స్వర్ణలత మాట్లాడుతూ 2024-25 సంవత్సరానికి గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో రుక్సార్ సుల్తానా, పంచాయతీ కార్యదర్శి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

లక్షెట్టిపేట, జనవరి 20 : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీఐ కృష్ణ అన్నారు. పట్టణంలోని వాగేశ్వర జూనియర్-డిగ్రీ కళాశాలలో శనివారం విద్యార్థులకు షీ టీమ్స్, సైబర్ క్రైమ్, డయల్ 100, ట్రాఫిక్ రూల్స్, ఉమెన్ సేఫ్టీ అంశా లపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేసి పోలీస్ సహాయం పొందాలన్నారు. సైబర్ నేరాలు, పోలీసు విధులు, చట్టాల అంశాలపై తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మణ్, కళాశాల సిబ్బంది, విద్యా ర్థులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌లో ప్రవసం

వేమనపల్లి, జనవరి 20 : మండలంలోని జాజులపేట గ్రామానికి చెందిన కోండ్ర పూజిత 108 అంబులెన్స్‌లో శనివారం మగబిడ్డకు జన్మనిచ్చింది. శనివారం తెల్లవా రుజామున పూజితకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబసభ్యులు 108 అంబు లెన్స్‌లో చెన్నూరు ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా నీల్వాయి గ్రామ అటవీ ప్రాంతం మధ్యలో నొప్పులు తీవ్రమ య్యాయి. ఈఎంటీ రమేశ్ వైద్యుల సూచ నలు పాటిస్తూ ప్రసవం చేశారు. పూజిత మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉండడంతో చెన్నూరులోని ప్రభుత్వ దవా ఖానకు తరలించారు. ఈఎంటీ రమేశ్, పైలట్ ముజమ్మిల్‌కు పూజిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

క్యారమ్స్ పోటీల్లో ప్రతిభ

సర్టిఫికెట్ అందుకుంటున్న అర్ఫాజ్‌ఖాన్

బెల్లంపల్లి, జనవరి 20: తెలం గాణ రాష్ట్ర క్యారమ్ అసోసియే షన్ ఆధ్వ ర్యంలో ఈ నెల 19, 20 తేదీల్లో హైదరాబాద్‌లోని ఖైర తాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్యారమ్స్ అండర్-21 విభాగం ఎంపిక పోటీల్లో ఆదిలాబాద్ జిల్లాలోని దంతన్‌ప ల్లికి చెందిన ఎండీ. అర్ఫాజ్ ఖాన్ ద్వితీయ స్థానం పొందినట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అసోసియేషన్ కార్యదర్శి రాచకట్ల బాలరాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి తనుగుల రాజన్న తెలిపారు. అర్ఫాజ్‌ఖాన్‌ను క్యారమ్ అసోసియేషన్ సభ్యులు, సీనియర్ క్రీడాకా రులు ప్రత్యేకంగా అభినందించారు.

అభివృద్ధి అనేది నిరంతర కార్యక్రమం

బుక్‌లెట్‌లను విడుదల చేస్తున్న రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి

నస్పూర్, జనవరి 20 : ఏ రంగంలోనైనా అభివృద్ధి అనేది నిరంతర కార్య క్రమమని, వినూత్న ఆలోచన, క్రమ శిక్షణతో సృజనాత్మకతను జోడించి ఎన్నో సృష్టించవచ్చని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి అన్నారు. శని వారం నస్పూర్‌లోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వ హించిన ఔత్సాహిక సినీ, టీవీ , దర్శకుల, రచయితల శిక్షణ శిబిరానికి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్,అదనపు కలెక్టర్‌రాహుల్, సినీ దర్శకుల సంఘం ప్రధాన కార్యదర్శి వీఎన్ ఆదిత్య, తెలుగు టెలివిజన్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు నాగబాల సరేశ్‌కుమార్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ సీనీ టీవీ రంగాల్లో రచ యితలు, దర్శకులు తమ నూతన ఆలోచన, సృజనాత్మకతతో విమర్శలకు, విశ్లేషకుల ప్రశంసలు పొంది ప్రేక్షకులకు వినోదం అందించేందుకు కృషి చేస్తారని, క్రమ శిక్షణతో పనిచేస్తేమంచి భవిష్యత్ ఉంటుందన్నారు. స్థానికంగా నిర్వహించే శిక్షణ శిబిరాలను వినియోగించుకోవాలన్నారు. కలె క్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో దర్శకులు, కళాకారులు,రచ యితలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. మార్చి నెలలో నాయకపోడ్, ఆదివాసీల ఆధ్వర్యంలో జరిగే జాతర ఆకర్ష నీయంగా ఉంటుందని, ఈ వేడుకను ప్రపంచానికి తెలియజేసే విధంగా జిల్లాకు చెందిన ఔత్సాహికులు కృషి చేయాలన్నారు. అనంతరం చాకలి ఐలమ్మ డాక్యుమెంటరీ చిత్రాన్ని విడుదల చేయడంతో పాటు తెలంగాణ బుక్ , తెలంగాణ ఓరుగల్లు , తెలంగాణ క్విట్ ఇండియా,తెలంగాణ కోర్సు బుక్‌లెట్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వీవీకే హౌసింగ్ ప్రైవేటు లిమిటెడ్ చైర్మన్ విజయ్‌కుమార్, తెలుగు టెలివిజన్‌రచయితల సంఘం అధ్యక్షుడు శ్రీశైలమూర్తి, ప్రేంరాజ్, హన్మాండ్ల మధు, విశ్వేశ్వర శర్మ, అంత డుపుల నాగరాజు, నరేందర్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో యువతకు నష్టం

నస్పూర్, జనవరి 20 : మత్తు పదార్థాలు, మద్యపానీయాల వినియోగం యువత భవిష్యత్‌కు నిరోధకమని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా అటవీ శాఖ అధికారి శివ్ ఆశిష్‌సింగ్, డీసీపీ సుధీర్‌రాంనాథ్‌కేకన్‌తో కలిసి పోలీసు, విద్య, వైద్య, తదితర శాఖల అధి కారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో గంజాయి సాగు జరగకుండా అటవీ, వ్యవసాయ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాల న్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో సుబ్బారాయుడు, సంక్షేమాధి కారి చిన్నయ్య, అధికారులు పాల్గొన్నారు.

పద్మశాలీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

హాజీపూర్, జనవరి 20 : పద్మశాలీ ఉద్యోగుల సంఘం క్యాలెండర్‌ను శనివారం జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్‌తో కలిసి సంఘం జిల్లా అధ్యక్షుడు పొన్న మల్లయ్య ఆవిష్కరించారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేందుకు ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ పద్మశాలీ ఉద్యోగులు ఐక్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సురేందర్, అసోసియేట్ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు వాసుదేవ్ మూర్తి, కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి

కొత్త గనుల ఏర్పాటుకు బిడ్‌లో పాల్గొనాలి

- డిప్యూటీ సీఎంకు ఏఐటీయూసీ వినతి

శ్రీరాంపూర్, జనవరి 20 : సింగరేణిలో కొత్త గనుల ఏర్పాటుకు కేంద్ర బొగ్గు గనుల శాఖ నిర్వహించే(బిడ్) వేలంలో పాల్గొనాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ అధ్యక్షుడు వీ సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కోరారు. శనివారం హైదరాబాద్‌లో డిప్యూటీ సీఎంను ఏఐటీ యూసీ ఏఐటీయూసీ నాయకులు కలిసి కార్మికుల సమస్యలు పరి ష్కారం చేయాలని, సింగరేణిలో కొత్త గనులు ఏర్పాటు చేయా లని కోరుతూ వినతి పత్రం అందించారు. సింగరేణి కార్మికులకు కల్పిస్తున్న అలవెన్స్‌లపై ఆదాయపు పన్ను రద్దు చేయాలని, హైకోర్టు ఆదేశం ప్రకారం 149 మంది జూనియర్ అసిస్టెంట్లను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. సొంతింటి పథకం అమలు చెయాలని కోరారు. తమ విజ్ఞప్తిని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్ర మార్క సానుకూలంగా విని పరిష్కారానికి హామీ ఇచ్చారని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్య దర్శి మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధానకార్యదర్శి కే వీరభ ద్రయ్య, సారయ్య, కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్ పాల్గొన్నారు.

బీజేపీ మత రాజకీయాలను తిప్పికొట్టాలి

శ్రీరాంపూర్, జనవరి 20 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ మత రాజకీయాలను తిప్పికొట్టాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ పేర్కొన్నారు. శనివారం శ్రీరాంపూర్ సీఐటీయూ కార్యా లయంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాల సంయుక్త సమావేశం జిల్లా కార్యదర్శి ప్రకాశ్ అధ్యక్షతన జరిగింది ఈ సమా వేశంలో భూపాల్ పాల్గొని మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో విజయానికి బీజేపీ మత రాజకీయాలకు పాల్పడుతున్నదని ఆరో పించారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కటి కూడా నెర వేర్చలేదన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చే